MOVIE TIME
ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
15.09.2024
ఆదివారం | మెదక్
www.prajaswaramdaily.com




## తల్లి అయినా
# తరగని అందం

### తల్లి అయిన తర్వాత మళ్లీ సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇచ్చిన కాజల్

కాజల్ అగర్వాల్.. ఈ పేరుకు ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. లక్ష్మి కళ్యాణం సినిమా ద్వారా కెరీర్ మొదలై 12 ఏళ్లైనా కూడా ఇప్పటికీ అదే జోరు చూపిస్తోంది ఈ అందాల చందమామ. ఇప్పటికీ వరుస సినిమాలతో అదరగొడుతోనే ఉంది. తల్లి అయిన తర్వాత మళ్లీ సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చింది కాజల్ అగర్వాల్. రావడం రావడమే 'భగవంత్ కేసరి'తో భారీ విజయాన్ని అందుకుంది. సౌత్ లోనే టాప్ మోస్ట్ హీరోయిన్స్ లో ఒకరిగా, సూపర్ స్టార్ రేంజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ని సొంతం చేసుకున్న హీరోయిన్స్ లిస్ట్ తీస్తే అందులో కాజల్ అగర్వాల్ ముందు వరుసలో ఉంటుంది. ఇటీవల సత్యభామ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తాజాగా కాజల్ అగర్వాల్ తన లేటెస్ట్ ఫోటోలు ఇన్‌స్టాలో షేర్ చేసింది. వైట్ డ్రెస్ లో దివి నుంచి దిగి వచ్చిన దేవ కన్యలా దర్శనమిచ్చింది. ఆ ఫోటోలు చూస్తే ఎవ్వరికైనా చెమటలు పట్టాల్సిందే అంత అందంగా ఆమె ఎట్రాక్ట్ చేస్తోంది. కాజల్ అందం రోజురోజుకు పెరుగుతోంది. మరి లేటెందుకు ఈ ముద్దుగుమ్మ తాజా ఫోటోల పై మీరు ఓ లుక్కేసేయండి.

## మహేశ్‌బాబు సంచలన నిర్ణయం నిర్మాతలకు కీలక ఆదేశాలు

మహేశ్ బాబు, రాజమౌళి కాంబినేషన్ లో తెరకెక్కుతున్న మూవీ మీదే ఇప్పుడు చర్చ మొత్తం నడుస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన ఏ అప్ డేట్ వచ్చినా చాలు అన్నట్టు ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. రాజమౌళి ప్రాజెక్ట్‌తో మహేశ్ పాన్ వరల్డ్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో బాలీవుడ్ వెండితెరపై ఈ సినిమాతోనే హిందీ ఆడియన్స్‌ను పలకరించాలని ఆయన ఫిక్స్ అయ్యారట. అందుకే ఎస్ ఎస్ ఎంబీ 29 విడుదలయ్యే వరకు తన గత చిత్రాలను హిందీలోకి డబ్ చేసి థియేటర్‌లలో రిలీజ్ చేయొద్దని నిర్మాతలను కోరినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు మహేశ్ నేరుగా ఏ హిందీ సినిమాలోనూ నటించలేదు. దీంతో బాలీవుడ్‌లో ఇదే తన తొలి చిత్రమవుతుందని ఆసక్తిగా ఉన్నారు.



## హేమా.. ఇప్పుడేమంటావ్..!



'నేనసలు డ్రగ్స్ తీసుకోలేదు. అంతా మీడియా చేసిన తప్పుడు ప్రచారం. అవసరమైతే ఈ విషయం మీద న్యాయ పోరాటం చేస్తా' అంటూ ఇంతకాలం నటి హేమ అనేది. ఇంకో అడుగు ముందుకేసి తాను మహిళా కమిషన్ కు ఫిర్యాదు కూడా చేస్తానన్నది. తను డ్రగ్స్ తీసుకున్నట్లు రిపోర్ట్ పాజిటివ్ రాలేదని, రాకుండనే తన మీద మీడియా నెగిటివ్ ప్రాపగండా చేసిందని, అందువల్ల ఈ మేరకు మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేస్తానని హేమ చెప్పారు. అక్కడితో సరిపెట్టకుండా తనతో కలిసి రావాలని మీడియా మిత్రులనే కోరారు. తనతో కలిసి వచ్చి, తనకు న్యాయంచేయాలని, తనకు మద్దతుగా మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేసేందుకు సహకరించాలని కోరారు. అయితే ఇప్పుడు హేమ వ్యవహారం బట్టబయలైంది. ఆమె డ్రగ్స్ తీసుకున్నట్టు పోలీసులు చార్జ్ షీట్ ఫైల్ చేశారు. ఫలానా డ్రగ్స్ తీసుకున్నట్లు కన్ ఫర్మ్ అయిందని పోలీసులు చార్జ్ షీట్ లో క్లారిటీగా పేర్కొన్నారని వార్తలు వచ్చేసాయి. దీంతో మరి హేమ ఇప్పుడేమంటుంది? అన్న ప్రశ్నలు వస్తున్నాయి.

## నేను పేరెంటింగ్ చేయలేనేమో..!

### తమన్నా భాటియా

ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తమన్నా భాటియా సంచలన వ్యాఖ్యలు చేశారు. తల్లి కావాలంటే తనకు భయంగా ఉందని వ్యాఖ్యానించారు. ఒక పాడ్‌కాస్ట్‌లో తమన్నా భాటియా మాట్లాడుతూ, నేను తల్లి కావడానికి భయపడుతున్నాను. తల్లులు తమ సర్వస్వం తమ పిల్లలకు అందజేస్తారు. నేను పిల్లలకు అంత ప్రేమ, సంరక్షణ – శ్రద్ధ ఇవ్వలేను. నా తల్లిదండ్రులు నాకు ఎనలేని ప్రేమను ఇచ్చారు. వీళ్ళు చేస్తున్న పనులు చూస్తుంటే.. పేరెంటింగ్ లో డిగ్రీ పట్టా పుచ్చుకున్నట్లు కనిపిస్తోంది. అయితే ఇదంతా నేను చేయలేనని అనుకుంటున్నాను. పిల్లలు పుట్టాక ఏం జరుగుతుందో ఊహించుకుంటేనే భయం వేస్తుంది' అని తమన్నా భాటియా అన్నారు.



## స్టార్ కిడ్స్ పిల్లలకు తొందరగా చాన్స్ లు వస్తాయి

### నెపోటిజంతో నేను ఎంతో నష్టపోయా ..!

ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ నెపోటిజంపై బాంబు పేల్చారు. ఇటీవల చాలా మంది నటీమణులు క్యాస్టింగ్ కౌచ్ గురించి నోరు విప్పుతున్న విషయం తెలిసిందే. రకుల్ మాత్రం కాస్త భిన్నంగా నెపోటిజం మీద స్పందించింది. అవును నిజమే.. నెపోటిజంతో నేను కూడా కొన్ని అవకాశాలు కోల్పోయాను. కానీ ఆ విషయంలో పెద్దగా ఏమీ బాధపడలేదు. ఎందుకంటే స్టార్ కిడ్స్ పిల్లలకు సహజంగా అవకాశాలు తొందరగా వస్తాయి. ఇక ఇతరులకు కాస్త ఆలస్యంగా వస్తాయి. అయితే ట్యాలెంట్ ఉంటే ఎవరూ మనల్ని ఏమీ చేయలేరు అని చెప్పుకొచ్చింది రకుల్. అవును.. నెపోటిజం వల్ల నేను కూడా అవకాశాలు కోల్పోయా.. ఆ సినిమాలు నాకు రాసిపెట్టలేదంతే. అంతకుమించి నెపోటిజం గురించి నేను ఎక్కువ ఆలోచించను. ఎందుకంటే అది సహజం. స్టార్ కిడ్స్ కు అవకాశాలు ఈజీగా వస్తాయి. వాళ్ల తల్లిదండ్రుల కష్టం నుంచి అది వచ్చింది. ఆ క్రెడిట్ వాళ్ల తల్లిదండ్రులకు దక్కుతుంది.' అంటూ చెప్పుకొచ్చింది రకుల్.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999